60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 16
సంపుటి: 60 సంచిక: 24
16-6-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

# ప్రభుత్వం పరువు తీశారు నక్సలైట్లు!

(హైదరాబాదు వృత్తాంతం)

కరీంనగర్ జిల్లా కాటారం మండలాధ్యక్షుడు శ్రీ మల్హర్‌రావు హత్య, తెలుగుదేశం ప్రభుత్వం మెడలో పాముగా పరిణమించింది. ప్రజల ప్రాణాలకు ముప్పు కల్గినా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వము ఏమీ చేయలేకన్నా, ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నారన్న అభిప్రాయం కల్గించింది దుర్ఘటన. దీనికి ముఖ్యమంత్రి కూడా పరిస్థితి ఇంత తీవ్రంగా పరిణమిస్తుందని ఊహించలేదు. మల్హర్‌రావు హత్య, కరీంనగర్ తెలుగుదేశం నాయకులు అనువర్తి కలిసినప్పుడు ఆయన విశ్వామిత్ర చిత్రం మీటింగు ఏర్పాట్లలో నిమగ్నమై వుంటారు. ముహూర్తం దగ్గర పడుతుండడం, మీటింగుకు దేశవ్యాప్త ప్రచారం వచ్చేవిధంగా ఆడంబరం సృష్టించడం అవసరం కావడంతో ఆయన గత రెండు వారాలుగా నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారు.

ఆ దీక్షలో వీరు పడ్వేటప్పటికి, పసుపుకని వెనక్కు పంపేశారు. అంతకు క్రితం కూడా నక్సలైట్లు మరొక మండలాధ్యక్షుని కిడ్నాప్ చేసి వదిలివేసి వుండడంతో, ఇప్పుడు అంతకుమించి ప్రమాదం జరగబోవచ్చునని పోలీసు అధికారులు ఆయనకు చెప్పారట. ఆ ధీమాతోనే ఎన్టీఆర్ దీన్ని సీరియస్‌గా తీసుకోలేదు. తాను సాధారణ స్థితియాలో వుండగా ఏ అధికారీ వచ్చి పలకరించకూడదని శాసించి వుండడంతో పోలీసు ఉన్నతాధికారులెవరూ ఆయన దగ్గరకు వెళ్ళడంలేదు.

దురదృష్టవశాత్తు మల్హర్ రావును నక్సలైట్లు కిరాతకంగా చంపివేశారు. ఆ వార్త తెలంగాణా అంతటా దావానలం వలె వ్యాపించింది. ఆరేడేళ్ళుగా నిత్యం నక్సలైట్ల సమస్యతో సతమతమౌతున్న తెలంగాణా ప్రజలు, ఈ దుర్ఘటనతో భయపడిపోయారు. తెలుగుదేశం నాయకులలో ఈ భయోత్పాత పరిస్థితి మరీ ఎక్కువగా అలుముకున్నది. ముఖ్యమంత్రికి కూడా తలదించుకోవలసిన పరిస్థితి. పత్రికలవారి దగ్గర బింకంగా నేనెందుకు రాజీనామా చేయాలని ఎదురుప్రశ్నవేసి తప్పించుకున్నప్పటికీ, నైతికంగా ఆయనకు ఇది తీవ్రమైన దెబ్బ.

ఈ హత్యవల్ల తన ప్రభుత్వానికి ఏదో ముప్పువస్తుందని ఆయన భయపడడం లేదు. విజయవాడ వంగవీటి మోహనరంగా హత్యే ఆయన్ను కించిత్ కదిలించలేకపోయింది. అయితే తెలుగుదేశానికి పెట్టని కోటలుగా భావిస్తున్న తెలంగాణా జిల్లా ప్రజలలో ఈ హత్యవల్ల ఏర్పడుతున్న భయోత్పాత వాతావరణమే ఆయన్ను అధికంగా కలవరపరుస్తున్నది. ఇప్పటివరకు తెలంగాణా జిల్లాలలో తెలుగుదేశానికి ఎదురులేదు. రాష్ట్రం మొత్తంలో ఆ పార్టీ బలంగావున్న ప్రాంతమిదే!

తెలుగుదేశం నాయకులే తెలుగుదేశం పార్టీలో వుండడానికి భయపడిపోతున్న పరిస్థితులలో ప్రజలు పార్టీకి మద్దతుగా నిలబడుతారా అన్నది సమస్య. ప్రజలలో తిరిగి ధైర్యం, విశ్వాసం పాదుకొల్పడానికి ప్రభుత్వందగ్గర పసలేదు. 80 రోజుల లోపల నక్సలైట్లు లొంగకుంటే వారి భరతం పడుతామని ఎన్టీరామారావు చేసిన ప్రకటనను హాస్యంగా పరిగణిస్తున్నారు. నక్సలైట్ల సమస్యను ఎదుర్కోవడానికి నిపుణులైన, సాహసికులైన పోలీసులు కావాలి. ఆధునిక ఆయుధాలు కావాలి; చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు కావాలి; ప్రభుత్వమూ దృఢచిత్తంతో వ్యవహరించాలి.

ఇప్పుడా పరిస్థితిలేదు. ఎన్టీ ఆర్‌కు మొదటినుంచి నక్సలైట్లంటే భయం. వారి ఆగ్రహానికి గురైతే తను, తన బంధువులకు ప్రాణప్రమాదం ఏర్పడుతుందనే భయంవుంది ఆయనలో! అందువల్లే వారిని మంచిచేసుకోవడానికి తరచు 'దేశభక్తుం'ని ప్రశంసిస్తుంటారు. చెంచురామయ్య హత్యతో పిరికితనం మరీ పెరిగిపోయింది. అప్పటి నుంచి ఆయన మద్రాసులోని రామకృష్ణ నివాసందగ్గరకూడా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. అతడు ఎక్కడ వున్నా

-తరువాయి 8 వ పేజీలో

## తెలంగాణాలో తెలుగుదేశం కోటకు బీటలు


# విద్యాభారతి రెసిడెన్షియల్ కాలేజి

బారకాసు - నెల్లూరు.

## జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవి.

మొదటి నుండి ప్రతి పాఠము EAMCET కు కూడా అనుగుణంగా బోధింపబడును.

బాలబాలికలకు ప్రత్యేక హాస్టలు వసతులు కలవు

**S. S. C లో గణితము, సైన్సులలో 75% దాటినవారికి**

## మెరిట్ స్కాలర్ షిప్‌లు ఇవ్వబడును

డే స్కాలర్సుకు కూడా ప్రవేశము కలదు.

# విద్యాభారతి పబ్లిక్ స్కూలు



మూలాపేట - నెల్లూరు.

6 నుండి 10-వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు మీడియంలు కలవు. హాస్టలు వసతి కలదు.

## నెల్లూరు ముచ్చట్లు
### విదూషకుడు

### కృష్ణపట్నంలో అమెరికా స్టీమర్

అమెరికా దేశానికి చెందిన జగ్‌మాలిక్ అనే స్టీమర్ 13 తేది ఉదయం కృష్ణపట్నం రేవులో లంగర్ వేసింది. 28 వేల టన్నుల డి ఎ పి ఎరువుల దర్యాయి ఇందులో. గతనెలలో రెండవ పర్యాయం కృష్ణపట్నం రేవు ప్రారంభమైన తర్వాత వచ్చిన రెండవ పడవ ఇది. నాయుడు తశరథరామరెడ్డిగారు ఇతర వ్యాపారాలన్నీ మానేసి నెల్లూరులో మకాం పెట్టి ఓడల రాక పోకలను పర్యవేక్షిస్తున్నారు.

### రైతుల్లారా పారాహుషార్

భూమిపై హక్కులను దఖలుపరంచేసే 'రికార్డ్ ఆఫ్ రైట్స్' ను నమోదుచేసే కార్యక్రమం ప్రారంభించింది రెవిన్యూ శాఖ. రిజిష్టరుకాని పత్రాలంకుమూడా పీజు చెల్లించి హక్కు ను ధృవపరచుకోవలసి వుంటుంది. పనిలోపనిగా పట్టాదారు పాసు పుస్తకంకూడా విదురం చేస్తున్నారు, ఇది వరకే పాసుపుస్తకాలకు దీనికి దట్ట బర్త గుర్తింపు లభిస్తుందట. బ్యాంకు అప్పులకూ ఇదే ఆధారమట.

జిల్లాలు విడిపోవడం, తాలూకాంస్థానంలో మండలాలు ఏర్పడడంవల్ల రెవిన్యూ రికార్డులు గందరగోళంగావున్నాయి. కొన్ని గ్రామాలకు సంబంధించి రికార్డేలేదు. ప్లాను గిస్లు అందుబాటులోలేకుండాపోయాయి. కొత్తగా వచ్చిన విలేజి అసిస్టెంట్లకు గ్రామాంతో సంబంధమే వుండటంలేదు. భూమివివరాలు వారికి తెలియవు. ఈ అయోమయ పరిస్థితిలో రైతులు ఎవరికివారు జాగ్రత్తపడి, తమ భూమి వివరాలను కొత్తరికార్డులలో నమోదుచేయించుకోకుంటే ఇంకా గందరగోళమైపోతుంది. విలేజి అసిస్టెంట్లమీద ఆధారపడేకంటే స్వయంగా వివరాలు సమర్పించి, నమోదయ్యేట్లు చూడుకోవడం రైతులకు క్షేమం.

### స్మగ్లర్ల వీసీపీలను కష్టమ్స్ శాఖ స్మగ్లింగుచేసిందా?

నెల్లూరులో ఇటీవల సెంట్రల్ ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న 48 వి సి పి లను కష్టమ్స్ సిబ్బంది మాయం చేసినట్లు వదంతిగావుంది. మామూలుగా ఇటువంటి వస్తువులను ముందుగా ప్రకటించి వేలం పెట్టాలట. కానీ, కష్టమ్స్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు వేలంపెట్టినట్లు రికార్డులుమాత్రం సృష్టించి అధిక ధరలకు అమ్మేసుకుంటున్నారట. ఇప్పుడు వచ్చిన 48 వి సి పి లకూ అదే గతి పట్టిందా అనే సందేహం కల్గుతుంది. ఆదే కార్యాలయంలోని అధికార్లకుకూడా తెలియకుండా జరిగిపోతున్నదట ఈ గోల్మాల్ వ్యవహారం.

డి కె దళ్లు కాలేజీకిచెందిన ఒక లెక్చరరు ఇటీవలం వేసిపిలు ఎప్పుడు వేలం వేస్తారో తెలుసుకోవడానికి ఎక్సైజ్ కార్యాలయానికివెళ్తే; ఇలాన్ను, గుమాస్తాలు ఆయనపట్ల అత్యంత అమర్యాదకరంగా ప్రవర్తించారట. నీకేంది చెప్పేదిపొమ్మని గద్దించారట.

స్మగ్లర్ల నోరుకొట్టి స్వాధీనం చేసుకున్న వస్తువుల ఉద్యోగులే స్మగ్లింగ్ చేసేటప్పుడు. ఇక కష్టమ్స్ శాఖ ఎందుకు! ఎత్తేస్తే పోలేదా? ఉన్నతాధికారులైనా జోక్యంచేసుకుని ఈ అవినీతిని అరికట్టాలి!

### క్రిస్టియన్ల సమావేశం

నెల్లూరులోని 'ది సమావేశం ఆఫ్ తెలుగు బాప్టిస్టు చర్చెస్' సంఘం 10 తేది నెల్లూరు సి ఎ ఎం హైస్కూలులో రాష్ట్రస్థాయి సమావేశం జరిపింది. రెవరెండ్ సదానంద అధ్యక్షత వహించారు. సమావేశం సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. బెంజమిన్ ముఖ్య అతిథ్యం నిర్వహించారు. 800 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సంఘంలో 7 లక్షల మంది క్రైస్తవులకు సభ్యత్వం వుందట. క్రైస్తవులకు హరిజనులతో సమానమైన సౌకర్యాలు కల్పించాలని, ఎస్. టి. సి.సి. నిర్వహించే విద్యాసంస్థలు మైనారిటీ సర్టిఫికేట్ తీసుకోవాలన్న నిబంధనను తొలగించాలని సమావేశం తీర్మానించింది.

### వాలీబాల్ పోటీలు

గూడూరులో, ఆల్లూరు ఆదిశేషారెడ్డి స్మారకంగా జూలై 1, 2 తేదులలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు జరుపుతున్నారు. ఆసక్తి వున్నవారు ఎస్ సుబ్రహ్మణ్యం, కన్వీనర్, టర్ఫ్‌సిటి, బి సి ఎన్ రోడ్డు, గూడూరు - 524101 కు వ్రాయాలి!

### అమెరికాకు వెళ్తున్న నెల్లూరు విద్యార్థి



జమీన్‌రైతు మేనేజింగ్ ఎడిటర్‌గా పత్రిక అభివృద్ధికి దశాబ్దాంపాటు కృషి చేసిన స్వర్గీయ రూపిలి పార్థసారథిగారి మనుమడు, అల్లూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ గిద్దలూరుసుందరరామయ్య కోడలుడు శ్రీ మల్లికార్జునరావుగారి కుమారుడు, గిద్దలూరు వెంకటరమణ ఉన్నత విద్యాభ్యాసానికై అమెరికా వెళ్తున్నారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో ఎం. ఎస్. చేయడానికి వెంకటరమణకు ఇల్లినాయిస్‌లోని బ్రాడ్లే విశ్వవిద్యాలయంలో సీటు లభించింది. రెండేళ్ళ కోర్సు ఇది. బయలుదేరేటప్పుడు మాత్రం రెండేళ్ళ తర్వాత

-తరువ 7వ పేజీలో




ఎన్నోపనులున్నా మేము పిలిచినవెంటనే అంగీకరించి మా షాపు పదవ వార్షికోత్సవ సందర్భంగా ప్రవేశపెట్టిన స్కీము డ్రాలో పాల్గొన్న మా శ్రేయోభిలాషి, మిత్రుడు

గౌ॥ ఆనం రామనారాయణరెడ్డిగారికి

(రాష్ట్ర రోడ్లు, భవనముల శాఖామాత్యులు) B. Com., B. L.

మా కృతజ్ఞతలు

మహారాణి షోరూం

కాపువీధి :: నెల్లూరు

శ్రీ వెంకటరమణ ఎంటర్ప్రైజస్

పొగతోట - నెల్లూరు-1

# శ్రీవారి కాలని

Regd. No. 6086

ఇంత తక్కువ ధరలో, నెల్లూరుకు ఇంతదగ్గరలో ఇకపై మీకు ప్లాట్లు కావాలన్నా దొరకవు!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి Town Planning Approved Layout చేయించిన ప్లాట్లు ఇవ్వబడును. మా శ్రీవారి కాలనీలో అందరికి అందుబాటులో సులభమైన పద్ధతిలో స్కీము ప్రారంభించినాము.

నెల 1-కి రూ. 100/- ల వంతున 70 మాసములుమాత్రమే చెల్లించవలెను. ప్రతినెల 5వతేది మరియు 20వ తేదిన లక్కీడ్రా జరుపబడును. పై రెండుడ్రాలలో నంబరు వచ్చినయెడల మీరుకోరిన ప్లాటు వెంటనే రిజిష్టరుచేయించి ఇవ్వబడును. తదుపరి చందా కట్టనవసరములేదు.

మా శ్రీవారి కాలనీలో 1400 ప్లాట్లు కలవు. ప్రతిప్లాటు వైశాల్యం (60'X40') 88⅞ అంకణములు. నెల్లూరుకు అతిదగ్గరలో (నెల్లూరు టౌన్-1 లో చేరి) వున్న ఈ కాలనీకి హద్దులు. పడమట సింహపురి రెసిడెన్షియల్ స్కూలు, తూర్పు అంబాపురం తూర్పు తూకావ్య ఉత్తరమున నెల్లూరు చెరువు మరియు తీడిమామిడి గార్డెన్ కలవు. దక్షిణమైవు పొదలకూరు రోడ్ అనుకొని తీడి మామిడి గార్డెన్స్ కలిగియున్న హద్దులలో యిమిడియున్న ఈ ప్లాట్లు యెత్తయిన ప్రదేశం. మంచి గాలి వెంటరాయిదట్టు వాస్తురీత్యా ఈశాన్యమైపున చెరువు కలిగి ఇలాంటి సదుపాయములు కలిగి ఇంత పెద్ద లేఅవుట్ నెల్లూరుకు సమీపములో యెవ్వరూ వేయలేదు.

అన్నవారు నరశింహస్వామికొండ మధ్యలో నిర్మించియున్న బ్రిడ్జి అనుసరించి కొంటాయి to మద్రాసు రోడ్డునూ శ్రీవారి కాలనీకి పడమట వైపునపోయి G.N.T. రోడ్డులో కలియును. ఇదిమాస్టర్ ప్లానులో చూపించియున్నారు.

ప్రతి 10 నిమిషములకు పొదలకూరువైపు పోవు బస్ సౌకర్యము కలిగి టౌన్ ప్లానింగ్ అప్రూవల్ చేయించిన ప్లాట్లు అతి తక్కువ ధరకే వసతి కలిగించియున్నాము.

ప్రతినెల 5వ తేదిన మరియు 20 తేదిన డ్రాలు జరుగును. కావున 5వ తారీకులోపున చందా చెల్లించవలయును.

గమనిక : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి టౌన్ ప్లానింగ్ అప్రూవల్ లే-అవుట్ చేసిన ప్లాట్లు కనుక రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు లోన్ తీసుకొను అవకాశము కలదు.

మేనేజింగ్ పార్టనర్

బి. గంగాధరరెడ్డి

మునిసిపల్ కౌన్సిలర్

శ్రీ వెంకటరమణ బిల్డింగ్స్, నెల్లూరు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రూ. 75.00

ఆరు నెలలకు రూ. 40.00

విడి ప్రతి రూ. 1.50



శ్రీ కాలయోగి

స్వామి వివేకానంద

[illegible] తయారై వున్నవి.

మరియు

జవహర్‌లాల్ నెహ్రూ

[illegible] 8"x4" [illegible] తయారై వున్నవి

సంప్రదించండి : ఫోన్ 4592

"ముని ఆర్ట్సు"

Regd, UNIT

[illegible]

ఆఫీసు : సంతపేట-నెల్లూరు

ఫ్యాక్టరీ : ప్లాట్ నెం. 15, ఇండస్ట్రియల్ ఎస్టేటు నెల్లూరు.



## నర్సు కావలెను

మా హాస్పిటల్‌లో పనిచేయుటకు [illegible] 26-6-1989 [illegible]

డాక్టర్ జి. వి. శేషారెడ్డి

ముత్తుకూరు - నెల్లూరుజిల్లా.



## ఇల్లు అమ్మకము

నెల్లూరు [illegible]

జి. వెంకటసుబ్బయ్య

C/o. గాడం [illegible]

[illegible] నెల్లూరు-8.


## ప్రకటన

[illegible] O. S. 71/88 [illegible] "A" [illegible] "B" [illegible]

-వై. [illegible]

# [illegible] పద్యాలు

### చైనా ఘాతుకచర్య

[illegible]

### కళ్ళు మనక

[illegible]

### విశ్వామిత్ర బ్రహ్మర్షి

[illegible]

### జాతీయ సేవాపథకము

[illegible]

### కలికి యానాది రెడ్డి

[illegible]

### డాక్టరు కొండారెడ్డి

[illegible]

# నక్సలైట్లు

(మొదటి పేజీ తరువాయి)

[illegible]

## కర్షక పరిషత్

(3వ పేజీ తరువాయి)

[illegible]

## ఆర్ద్రకార్తె

22 తేది గురువారం ఆర్ద్రకార్తె ప్రారంభం

28 తేది శుక్రవారం [illegible] పూర్తి అగును.

### జూన్ నెల తిథులు

17 శని త్రయోదశి ప 11.40 గం. వ.

18 ఆది చతుర్దశి ప 12.32 గం. వ.

19 సోమ పూర్ణిమ ప 1.18 గం. వ.

20 మంగళ పాడ్యమి ప. 12.58 గం. వ.

21 బుధ విదియ ప 12.06 గం. వ.

22 గురు తదియ ప 11.39 గం. వ.

23 శుక్ర చతుర్థి ప 10.05 గం. వ.

-స్వయంపోకుల శ్రీనివాసులు ఎం. ఎ.


## షాపులు బాడుగకు

[illegible] 8' x 12' [illegible]

—సంప్రదించవలెను—

17/112 కాంప్లెక్స్ మిద్దెపై

ట్రంకురోడ్డు - నెల్లూరు



సర్వీస్-సర్వీస్-సర్వీస్

VCR, VCP, CTV

కంప్యూటర్లు మరియు స్టీరియోలు

[illegible]

ఎలక్ట్రానిక్స్ & ఎలక్ట్రానిక్స్

C.S.C. కాంప్లెక్స్, VRC సెంటర్

ఫోన్: 7959


## The Kovur Coop. Sugar Factory Limited, Nellore

## SHORT TENDER NOTICE

No. 1/CIVIL/88-89. Dated : 12-6-1989

Sealed tenders are invited from the registered centractors for the following works by the Managing Director, Kovur Coop. Sugar Factory Ltd., Nellore upto 3.30 pm. 3-7-1989 and the tenders will be opened onthe same day at 4 pm. in the presence of tenderers.

Contractor should produce evidence of their registration and exprience in similar works along with an application for obtaining tender schedules. Tenders received without EMD will summerly rejected. Bank gusrantee will not be accepted. EMD amount shall be paid through demand draft in the name of 'The Kovur Coop. Sugar Factory Ltd., Nellore'.

| Sl. No. | Name of work | Cost of tender schedule | Approximate value of work (Rs. in lakhs) | EMD along with tenders | EMD at the time of Agreement | Time fixed for completion of work | Class of contractor |
|---|---|---|---|---|---|---|---|
| 1. | Construction of Bank counter cum post office Building over existing ryot's rest shed in KCSF Ltd., Nellore. | Rs. 50/- | 1.05 | 1% | 1½% | 3months | IV |
| 2. | Construction of Compound wall in KCSF Ltd., Nellore | Rs. 25/- | 0.42 | 1% | 1½% | 3months | IV |

Application for the supply of tender schedules duly mentioning the name of the work should reach the Managing Director Kovur Coop. Sugar Factory Ltd., Nellore on or before 26-6-1989 during office hourse i. e., 9 A.M. to 5.30 P. M. on any working day along with the bank draft in favour of 'The Kovur Coop. Sugar Factory Limited, Nellore' taken on any nationalised Bank in Nellore towards the cost of tender schedule. This amount will not be refundable under any circumstances.

Tender schedules will be issued in this office on 28-6-1989 and 29-6-1989. Tender schedules will not be sent by post under any circumstances. Tender sdhedules will have to be collected in person or through any person duly autherised for the same. The Managing Director reserves the right to accept or reject any or all tenders without assigning any reasons what soover.

S. Ramagangi Reddy, Managing Director


K. RAMESH 81%


S. C. PRAMODHNATH REDDY 77.5%


CH. BRAMHANANDA REDDY 76%


B SUDHEERKUMAR REDDY 73.2%


C. PRAVEENKUMAR REDDY 73%


K. VAMSIVENKATA KRISNA 67%


G MURALI 66-2%


K. BHUVANESH 65%


I. LAKSHMI 65%


M. SRINIVASULU REDDY 65%


M. UMASANKAR RAJU 64 5%

ఫోను : 4017, 4843

# సింహపురి పబ్లిక్ స్కూల్

నెల్లూరు - ఆం. ప్ర.

## I. C. S. E (X CLASS) 88-89 RESULTS

**TOTAL NO. OF. CANDIDATES APPEARED-22**

| | |
|---|---|
| DISTINCTION | 5 |
| FIRST CLASS | 11 |
| HIGH SECOND CLASS | 3 |
| SECOND CLASS | 2 |
| THIRD CLASS | 1 |
| TOTAL PASSED | 22 |

**RESULTS - 100%**

గమనిక : మా వద్ద జూనియర్ ఇంటర్ Bi.P.C. మరియు M.P.C. గ్రూపులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

**M. S. RAJU** M.A. Litt, B.Sc.
PRINCIPAL


V. SATHYANARAYANA REDDY 64%


B. SURESH BABU 63.2%


M. JAYAKUMAR REDDY 63%


S. VENKATARAVI 61%


I.C. KRISHNAREDDY 60%


CH. RAMESH 58.5%


Y. KRISHNAKISHORE REDDY 57%


K. KARUNAKAR 56.2%


M. JITHENDRANATH REDDY 54.4%


B. RAJENDRA PRASAD 53.2%


G. JAYARAM 48.2%

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001